# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

మంగళవారం | 21 | మార్చి | 2023 | పేజీలు : 8


## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ యాస్మిన్ బాషా



జగిత్యాల ప్రతినిధి, మార్చి 20 (మనం న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా  అదనపు కలెక్టర్ మంద మకరంద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

### గ్రూప్ వన్ పరీక్ష క్వాలిఫై అయిన నిరుద్యోగులకు

# రూ.లక్ష చొప్పున అందించాలి

### సిట్టింగ్ జడ్జీ ఆధ్వర్యంలో సిట్ విచారణ జరపాలి

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల ప్రతినిధి, మార్చి 20 (మనం న్యూస్): టిఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో సిట్ విచారణ నిర్వహించాలని, పరీక్షలో క్వాలిఫై అయిన నిరుద్యోగులందరికీ లక్ష రూపాయల చొప్పున పరిహారం అందించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్లు లీకేజీ తో లక్షలాది మంది నిరుద్యోగ యువత క్షోభ పడుతోందని, విధుల నిర్వహణలో వైఫల్యం చెందిన చైర్మన్ జనార్ధన్ రెడ్డి రాజీనామా చేయకుండా ఇంకా కుర్చీ పట్టుకుని వేలాడడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కాన్ఫిడెన్షియల్ గదిలోకి ప్రవీణ్, రాజశేఖర్‌లు వెళ్లడం ముమ్మాటికి చైర్మన్ వైఫల్యమే అన్నారు. గతంలో జనార్ధన్ రెడ్డి కమిషనర్ గా ఉన్నప్పుడే ఇంటర్మీడియట్ మూల్యాంకనంలో సైతం 60 వేల మార్కుల జాబితాల్లో తప్పిదాలు జరిగాయని, సుమారు 30 మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. టిఎస్పీఎస్సీ విషయంలో ఇంత వరకు స్పందించని సిఎం కెసిఆర్‌కు యువతలో విశ్వాసం నింపాల్సిన బాధ్యత ఉందన్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటు కోసం స్థలం, నీరు, విద్యుత్ రాయితీలు ఇస్తున్నా ఉపాధిలో రిజర్వేషన్ కల్పించకపోవడం తో తెలంగాణ నిరుద్యోగ యువత కు ఉపాధి లభించడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో స్థానికులకు ప్రైవేట్ రంగం లో 75 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో కనీసం 50 శాతమైనా ప్రైవేట్ రంగంలో సామాజిక వెనకబాటు ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేసారు. ప్రైవేట్ రంగం లో 50 శాతం తెలంగాణ నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించేలా కాంగ్రెస్ మానిఫెస్టోలో పెట్టేలా బాధ్యత తీసుకుంటానన్నారు. భారత రాజ్యాంగంలో



పేర్కొన్న ఫోర్త్ ఎస్టేట్ సహకారం తో తెలంగాణ రాష్ట్ర సాధన కల నిజమైందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, వాటి లోపాలను ఎత్తి చూపుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రసార సాధనాలు ఎనలేని కృషి చేస్తున్నాయన్నారు. వి6, క్యూ న్యూస్ పై దాడి హేయమైన చర్య అని, ప్రజాస్వామ్య వాదులు ప్రసార సాధనాల పై దాడులను ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రసార సాధనాల స్వేచ్ఛను హరించెలా అధికార పార్టీకి వ్యతిరేకంగా వార్తలు ప్రచురిస్తే రాయితీలు నిలిపి వేస్తూ, దాడులు చేస్తే వాస్తవాలు వెలికి ఎలా వస్తాయని  ప్రశ్నించారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, కౌన్సిలర్ నక్క జీవన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధర రమేష్ బాబు, పిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్ పాష, గుంటి జగదీశ్వర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్సూర్, పట్టణ అధ్యక్షుడు నేహాల్, బర్ల గంగాధర్, మహిపాల్, రాజేష్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సంగీతసత్యనారాయణ

2 లో



## కంటివెలుగును విజయవంతం చేయాలి: కలెక్టర్ కర్ణన్

కరీంనగర్ బ్యూరో, మార్చి 20 (మనం న్యూస్): జిల్లా వ్యాప్తంగా కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పల్లె ప్రగతి, కంటివెలుగు, హరితహారం, ఉపాధిహామి పథకాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని సిబ్బంది అందరు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో ప్రతిఒక్కరికి కంటి వెలుకు ద్వారా పరీక్షలను నిర్వహించి అర్హులైన వారందరికి కళ్లద్దాలను అందజేయాలని సూచించారు.  కళ్లసమస్యలు అధికంగా ఉన్నవారిని ప్రదాన ఆసుపత్రికి పంపించి మెరుగైన వైద్యసహాయాన్ని అందజేయాలని తెలిపారు. ప్రతి మంగళవారం, శుక్రవారాలలో మండల ప్రత్యేకాదికారులు గ్రామంలో కంటివెలుగు శిభిరాలను, ప్లాంటేషన్ నర్సరీలను పరిశీలించాలని అన్నారు.  ఉపాదిహామి పనిప్రదేశాలలో ప్రథమ చికిత్స కిట్స్, నీడ, నీరు సదుపాయాలను ఏర్పాటు మిగతా 2లో..



# మిల్లెట్ల ఆరోగ్య ప్రయోజనాలు, సాగు సుస్థిరతరత పై అవగాహన కల్పించాలి




కరీంనగర్ బ్యూరో,మార్చి20( మనంన్యూస్): మిల్లెట్ల ఆరోగ్య ప్రయోజనాలు మరియు మిల్లెట్ల సాగు యొక్క సుస్థిరతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ, ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారులతో మార్చి 20 నుండి ఎప్రిల్ 3 వరకు నిర్వహించనున్న పోషన్ అభియాన్ లోని పోషన్ పక్వాడ-2023 కార్యక్రమంపై జిల్లాస్థాయి కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లెట్ల ను ఆహారంగా ప్రతిరోజు తీసుకోవడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై గర్భిణీలకు, ప్రజలకు పక్షం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలను కార్యాచరణ ప్రకారం ఆవాసం చేసినట్లు తెలియజేసారు. ప్రజలకు ప్రతిరోజు

### మిల్లెట్ ఫుడ్ పై అవగాహన కల్పించేలా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్

మిల్లేట్ ఫుడ్ ను ఆహారంగా తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను గురించి, ప్రజలకు మరియు ప్రతి గర్భిణి మహిళలు తీసుకోవాలని సూచించడంతో పాటు కలిగే ప్రయోజనాలను గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 23, 24 తేదిలలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ట్రైబల్, సోషల్ వెల్ఫేర్, బీసీ, మైనార్టీ పాఠశాలల్లో పోషికాహార లోపాన్ని నిర్మూంచడంలో మిల్లెట్ పాత్ర పై వ్యాసరచన, డ్రాయింగ్, న్యూట్రీషన్ ఫెయిర్ పోటీలను, మిల్లట్ ఫుడ్ ఉపయోగాలు మరియు ప్రయోజనాలపై కల్పించడం, ఇతర పోటీలను నిర్వహించాలని, పిల్లలు మిల్లెట్ ఫుడ్ తీసుకునేలా ప్రోత్సహించాలని, అదే విధంగా మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అందరూ మహిళలకు, కిశోర బాలికలకు రక్త పరీక్షలను నిర్వహించాలని, ఇందులో ముఖ్యంగా గతంలో తీవ్రఎనిమియా ఉన్నవారికి మరోసారి పరీక్షలను నిర్వహించి, సమస్య తీవ్రతను బట్టి వారిని మెరుగైన వైద్యం కొరకు జిల్లా ప్రదాన ఆసుత్రికి పంపించాలని సూచించారు. అదేవిదంగా జిల్లాలోని అన్ని కళాశాలల విద్యార్థినులకు కూడా అనిమియా పరీక్షలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా వైద్యాధికారి జువేరియా, పిడి డిఆర్డిఏ శ్రీలతారెడ్డి, డిపిఓ వీరబుచ్చయ్య, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నతానియెల్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజమనోహర్, మైనారిటి శాఖ అధికారి మదుసుదన్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి గంగారాం, సిడిపిఓ లు, ఐసీడీఎస్ సూపర్వైజర్స్, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, రోమీల, సతీష్ , మౌనిక హాజరయ్యారు.

## ప్రజావాణిలో సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



పెద్దపల్లి, మార్చి20(మనం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన అర్జీలను పరిశీలన చేసి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల సమస్యలు తెలుసుకొని వారి నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## కంటివెలుగును విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

చేయాలని సూచించారు. ప్రతిగ్రామంలో ఉపాధిహామి పనులకు ఎక్కువ సంఖ్యలో కూలీలు హజరయ్యేలా చూడాలని, గ్రామ పారిశుద్యం పైన ప్రత్యేకశ్రద్ధ వహించి కంపోస్ట్ షెడ్లను వినియోగించేలా చూడాలని తెలిపారు. తడి, పొడి చేత్తను వేరువేరుగా సేకరించి ఆదాయం సమకుర్చుకోవాలన్నారు. గ్రామాలలో వైకూౌఠదామం తప్పనిసరి ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. యూనిసెఫ్ ద్వారా 342 సంస్థలలో పారిశుద్ద్య వసతులు 49.50 లక్షల రూపాయలతో పూర్తిచేసినట్లు తెలిపారు. అన్ని సంస్థలలో తప్పనిసరిగ మరుగుదొడ్ల వినియోగం, నీటి వసతి కల్పించాలని సూచించారు. మండల ప్రత్యేకాధికారులు తప్పనిసరిగా ఆయా మండలాలు సందర్శించినప్పుడు వైకుంఠధామం, కంపోస్ట్ షెడ్, నర్సరీలను సందర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ట్రైని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జడ్పి సిఈఓ ప్రియాంక, డిఆర్డిఓ శ్రీలతారెడ్డి, డిపిఓ వీరబుచ్చయ్య, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, మెప్మా పిడి రవీందర్, పశుసంవర్ధక శాఖ అధికారి నరేందర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మెనేజర్ నవీన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, యంపిడిఓలు, మండల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

### -బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే రసమయి, ఎమ్మెల్సీ సారయ్య



తిమ్మాపూర్, మార్చి 20 (మనం న్యూస్)ః ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు అందిస్తున్న సంక్షేమ పథకాలే ఇందుకు నిలువెత్తు నిదర్శనమని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మెన్, మానకొండూర్ శాసనసభ్యులు రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బసవరాజు సారయ్యలు అన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మెన్ జీవి.రామకృష్ణారావు అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణపై నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు, ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటూ, కంటికి రెప్పలా కాపాడుకుంటామ న్నారు. బీఆర్ఎస్ పార్టీ కన్న తల్లి లాంటిదని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఖచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల వైపు తీసుకెళ్లడానికి విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ప్రాణాలను సైతం పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఒక గుణాత్మక మార్పు కోసం జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు వచ్చే నెల ఏప్రిల్ 20వతేది వరకు మానకొండూర్ నియోజకవర్గంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేసి పార్టీ పటిష్ఠతకు పాటుపడాలని కోరారు.

## నల్లగొండ అంగడి భూములపై విచారణ జరిపించాలి

### అదనపు కలెక్టర్‌కు మాజీ సర్పంచ్, గ్రామస్తుల వినతి



తిమ్మాపూర్, మార్చి 20 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న పశువుల అంగడి భూములపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని నల్లగొండ గ్రామస్తులు సోమవారం అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ను కలిసి విన్నవించారు. నల్లగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీనృసింహస్వామి ఆలయం ఆవరణలో సుమారు 70 ఏళ్ల క్రితం నుండే ప్రతీ ఆదివారం పశువుల అంగడి నిర్వహిస్తారని, కాగా అంగడి నిర్వహించే స్థలంను గతంలో భూదాతలు దానంగా ఇచ్చారని కానీ అదే భూమిని ఇటీవల కాలంలో కొందరు అక్రమంగా రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకొని క్రయావిక్రయాలు జరుపు తున్నారని ఆమెకు వివరించారు. ఇలా అక్రమంగా జరుగుతున్న వ్యవహారంపై ఎన్నోసార్లు స్థానిక తహసీల్దార్ కు పిర్యాదు లు చేసామని కాలయాపన చేసి అంగడి భూములు ఇతరులకు చెందేలా కాగితా లను సృష్టించినట్లు వివరించారు. అంగడి నిర్వహణ విషయంలో సంబంధిత అధికారుల సమక్షంలోనే టెండర్ ప్రక్రియ కూడా ఉంటుందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా విచారణలు చేసి దశాబ్దాల కాలం నుండి కొనసాగుతున్న పశువుల అంగడి భూములను ఇతరులకు చెందేలా చేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. నల్లగొండ మాజీ సర్పంచ్ దన్నమనేని నర్సింగారావు, ఉప సర్పంచ్ కవ్వంపల్లి తిరుపతి, మార్క కనకయ్య, బిజెపి నాయకులు సుగుర్తి జగదీశ్వరాచారి, మార్క హరికృష్ణ గౌడ్, అనంతోజు సత్యం, బండారిపెల్లి లక్ష్మీనారాయణ, గాండ్ల శ్రీనివాస్, రొడ్డ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## చౌడమల్ల కుటుంబాన్ని పరామర్శించిన రసమయి, జివి



శంకరపట్నం, మార్చి 20 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామానికి చెందిన హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి తల్లి మరణించగా, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావులు సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి పార్థివ దేహానికి పూలమాలవేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, మానకొండూరు జడ్పిటిసి సభ్యులు శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, నాయకులు కీసర సంపత్, బుద్ధార్థి సంపత్, ఉమ్మెత్తల సతీష్, కొత్తపల్లి రవి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బస్వయ్య గౌడ్, బిజెపి నాయకులు అశోక్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ వేలపాటను రద్దు చేయండి

ధర్మపురి,మార్చి 20 మనం న్యూస్ ః జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక సంఘంలో సోమవారం రోజున ప్రజావాణిలో ధర్మపురి కాంగ్రెస్ కౌన్సిలర్ సభ్యులు అధిక ఇంటి పన్ను భూవన్‌పేరుతో అసాధారణమైన ఇంటి పనులు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఇంటి పనులను వెంటనే తగ్గించి ధర్మపురి పట్టణ ప్రజలపై పన్ను భారం తగ్గించాలని అలాగే తైబజార్ రోజు వారి కూరగాయాల మార్కెట్ వేలం టెండర్ను తక్షణమే రద్దు చేయాలని సోమవారం రోజున ప్రజావాణిలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు మెమోరండం అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు సంగనభట్ల సంతోషి,జక్కు పద్మ,గరిగే అరుణ,తదితరులు పాల్గొన్నారు.

# ఊగిసలాడుతున్న పత్తి ధరలు

## జమ్మికుంట మార్కెట్‌లో గరిష్ఠ ధర రూ. 7400

జమ్మికుంట, మార్చి 20 (మనం న్యూస్): ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం పత్తి ధరలు ఊగిసలాడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న ధరల హెచ్చు తగ్గుల ప్రభావం వల్ల పత్తి ధరలు నిలకడగా ఉండకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తిని అమ్ముకోవాలో లేక నిలువ చేసుకోవాలో అర్థం కాని పరిస్థితిలో రైతులు అయోమయానికి గురవుతున్నారు. జమ్మికుంట మార్కెట్‌లో సోమవారం పత్తి గరిష్ట ధర క్వింటాలుకు 7వేల400 పలికింది. మార్కెట్ యార్డుకు 66 వాహనాల్లో రైతులు 862 క్వింటాళ్ల విడి పత్తిని మార్కెట్ కు తీసుకురాగా గరిష్ఠ ధర 7400, మోడల్ ధర 7200, కనిష్ట ధర 6వేల600 పలికింది. 29 మంది రైతులు 60 క్వింటాళ్ల పత్తిని విక్రయానికి తీసుకువచ్చారు. గోనెసంచుల్లో తీసుకువచ్చిన పత్తికి గరిష్ట ధర 7వేలు, మోడల్ ధర 6500, కనిష్ట ధర ఆరు వేల రూపాయలు చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారు. పత్తి వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా గరిష్ట ధర 7వేల400 కనిష్ట ధర ఆరు వేల రూపాయలు చెల్లించి పత్తిని కొనుగోలు చేశారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకవచ్చి అధిక ధరలు పొందాలని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ రైతులకు సూచించారు.


మంగళవారం అమావాస్య, బుధవారం ఉగాది పండుగ సందర్భంగా మార్కెట్ కు సెలవు ప్రకటించినట్లు, తిరిగి గురువారం రోజు మార్కెట్ ప్రారంభం అవుతుందని తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



ఇల్లంతకుంట, మార్చి 20 (మనం న్యూస్): మండల కేంద్రానికి చెందిన కందుకూరి మల్లేశం తల్లి వీరవ్వ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందగా, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 25 వేల రూపాయల విలువైన చెక్కును రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ వారి కుటుంబ సభ్యులకు సోమవారం అందించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



గంభీరావుపేట, మార్చి 20 (మనం న్యూస్): గంభీరావుపేట మండలం నర్మల గ్రామానికి చెందిన మంగలి కండెల స్వామి కుటుంబానికి సోమవారం సాయంత్రం 18 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. 1997–98 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు ఇటీవల మృతి చెందిన తమ స్నేహితుడు స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అక్క పల్లి బాలయ్య, ఆకునూరి రాజేందర్ ,పిట్ల బాబు లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి ,జగదీష్ ,ఎల్లం కిషన్, విజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అక్షర హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



వెల్గటూర్, మార్చి20 (మనం న్యూస్): ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామ అక్షర హై స్కూల్ 17 వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు బి. సుధారాణి, సర్పంచ్ గెల్లు శేఖర్, ఎంపిటిసి సభ్యులు గాజుల మల్లేశంలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటి నుండే కష్టపడి చదవాలని, లక్ష్యాన్ని ఏర్పరచుకొని గమ్యాన్ని చేరేవరకు విశ్రమించవద్దని సూచించారు. తల్లి దండ్రుల తర్వాత విద్యాబుద్ధులు నేర్పి జీవితంలో ఉన్నత స్థానంలో నిలిపేది ఉపాధ్యాయులని అన్నారు.ప్రిన్సిపాల్ అనంత రెడ్డి మాట్లాడుతూ 17 వసంతాల పాఠశాల ప్రగతి విద్యార్థుల సాధించిన విజయాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనంత రెడ్డి, కరస్పాండెంట్ లు ఆశిరెడ్డి, రమేష్, అయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం



రాజన్న సిరిసిల్ల, మార్చి 20, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెళ్ల గ్రామ శివారులో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెళ్ల గ్రామానికి చెందిన పి.శంకర్, కె.శ్రీనివాస్ అనే వ్యక్తులు ఆటోల్లో ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిస్తుండగా తనిఖీ నిర్వహించి స్వాధీన పరుచుకున్నారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకుని ఆటోతో పాటు బియ్యాన్ని తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐలు మారుతి, రాజేష్, తిరుపతి, మహిపాల్ పాల్గొన్నారు.



## శబ్ధకాలుష్యానికి కారణమయ్యే వ్యక్తులపై చర్యలు

### కరీంనగర్ సిపి సుబ్బారాయుడు

కరీంనగర్ బ్యూరో, మార్చి 20 (మనం న్యూస్): వాహనాలకు అదనపు సైలెన్సర్లు బిగించి శబ్దకాలుష్యానికి కారణమవుతున్న వాహనదారులతో పాటు వాహనాలకు సైలెన్సర్లను బిగించే మెకానిక్ లు, విక్రయాలు జరిపే ఆటోమొబైల్ దుకాణాదారులపై కేసులు నమోదు చేస్తామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు అన్నారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం ఏలాంటి వాహనాల రూపురేఖలు మార్చేందుకు అనుమతి లేదని చెప్పారు. సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని ఓపెన్ థియేటర్ ఆవరణలో మెకానిక్ లు, ఆటోమొబైల్ దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు అదనపు సైలెన్సర్లు బిగించడం ద్వారా ఏర్పడుతున్న శబ్దకాలుష్య ప్రభావంతో అనేకమంది అనారోగ్యాలపాలు కావడంతోపాటు విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం ఏర్పడుతున్నదన్నారు. శబ్దకాలుష్యానికి కారణం అవుతున్న సైలెన్సర్ల వాహనాలు పట్టుబడిన సందర్భాల్లో మెకానిక్ లు, విక్రయాలు జరిపిన ఆటోమొబైల్ దుకాణాల వివరాలు రాబట్టడం జరుగుతుందని అదీగా కుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో గుర్తించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇకపై మెకానిక్ లు శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను వాహనాలకు బిగించకూడదని, దుకాణాదారులు విక్రయకూడదని హెచ్చరించారు. శబ్దకాలుష్యానికి కారణం అవుతున్న సైలెన్సర్లను బిగించాలని వచ్చే వాహనదారుల సమాచారం పోలీసులకు అందించాలని చెప్పారు. శబ్దకాలుష్యానికి కారణమవుతున్న వాహనాల ప్రభావంతో వృద్ధులతోపాటు సాధారణ పౌరుల సైతం ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వాహనాల విడిభాగాలు విక్రయించిన సందర్భాల్లో దుకాణా దారులు తేదీని పేర్కొంటూ బిల్లు రశీదులను అందజేయాలని ఆదేశిం చారు. పోలీసు, రవాణాశాఖ అధికారుల ఉత్తర్వులు పాటించకపోయినట్లయితే కేసులు నమోదై, ఇబ్బందులపాలు కావాల్సి వస్తుందనే విషయాన్ని గుర్తించాలని సూచించారు.

పట్టుబడిన సైలెన్సర్లు రోడ్డు రోలర్ తొక్కించి ధ్వంసం

ఈ మధ్యకాలంలో పట్టుబడిన శబ్దకాలుష్యానికి కారణం అయిన దాదాపు 400 వాహనాల సైలెన్సర్లను పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు, రవాణాశాఖ అధికారుల సమక్షంలో రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు. వాహనాలు మెకానిక్ లు, ఆటోమొబైల్ దుకాణాల యజమానుల కళ్ళెదుట ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి చంద్రమోహన్, ఏసిపిలు విజయ్ కుమార్, ప్రతాప్, ఎస్బిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు తిరుమల్, నాగార్జునరావు, ఏయంవిఐ రజనీ, ఆర్ఐ లు సురేష్, మల్లేశం, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### ఎసిపి వెంకట్ రెడ్డి



జమ్మికుంట, మార్చి 20 (మనం న్యూస్): మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హుజురాబాద్ ఎసిపి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మద్యం సేవించి పట్టుబడిన పలువురు వాహనదారులకు ,ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపినట్లు అయితే వారికే కాకుండా ఎదురు గా వచ్చే వాహనదారులకు కూడా ప్రాణాపాయం ఉంటుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, అలాంటి సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా మెదలాలని సూచించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం నేరంగా పరిగణిస్తామన్నారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ బారిన పడుతున్నందున అనవసరంగా వచ్చే లింకులపై క్లిక్ చేయకూడదన్నారు. అలాగే లోన్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోకూడదని, ప్రజలు ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడినట్లు అయితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ రామచంద్రరావు, జమ్మికుంట టౌన్ ఎస్ఐ యూనస్, హుజురాబాద్ పట్టణ ఎస్ఐ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ ప్రజల్లో విద్వేషాలను సృష్టించే వారిపై చర్యలు

## వారిపై నమోదైన కేసులను సత్వర విచారణ కొనసాగించి త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు

## పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు



కరీంనగర్, మార్చి 20 (మనం న్యూస్): వివిధ వర్గాలకు చెందిన ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించేందుకు సోషల్ మీడియాను వేదికగా చేసుకొని అసభ్యకరమైన పదజాలంలో పోస్టులు పెట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే చర్యలకు పాల్పడి వారిపై చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నాము.ఈ మధ్యకాలంలో కొందరు విదేశాల్లో ఉంటున్న వారు తమపై ఎలాంటి చర్యలు తీసుకోవడం సాధ్యం కాదని భ్రమలో ఉంది. సోషల్ మీడియాలో ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించేందుకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న విషయం దృష్టికి వస్తున్నాయి. పోలీసు శాఖకు ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేస్తున్నాము. కసులు నమోదైతే వారికి జారి కాబడిన పాస్ పోర్ట్ లు, వీసాలు రద్దు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాము. కేసులు నమోదైన వారికి పాస్ పోర్టులు రద్దు చేయబడిన వారికి మళ్లి ఎట్టి పరిస్థితుల్లోనూ పాస్ పోర్టులు జారీ కావని స్పష్టం చేస్తున్నాము.మరికొందరు ఫొటోలను మార్ఫింగ్ చేస్తూ వివిధ మతాలకు చెందిన వారి విశ్వాసాలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.

మత విశ్వాసాలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడి వారిపై చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నాము. ప్రజను భయబ్రాంతులకు గురి చేసే విధంగా ఉండే పోస్టులు పెట్టి ఎక్కడో జరిగిన సంఘటనలను వక్రీకరిస్తూ ఊహాజనితమైన పోస్టులు పెట్టడం కూడా నేరమని పేర్కొంటున్నాము.అసత్య ప్రచారాలను మానుకోవాలి. అదే విధంగా తప్పుడు పోస్టులను వైరల్ చేయకూడదు. తప్పుడు విషయాలను వైరల్ చేయడం ద్వారా ప్రజల్లో అభద్రత భావం ఏర్పడుతుంది. ఎటువంటి సమాచారం ఉన్నా సత్వరం పోలీసులకు సమాచారం అందించాలి. అదే విధంగా సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి. సోషల్ మీడియాను దుర్వినియం చేస్తూ వివిధ వర్గాలకు చెందిన ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించే చర్యలకు పాల్పడే వారిపై నమోదైన కేసులను విచారణ కొనసాగించి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాము.

## బయోమెట్రిక్ విధానాన్ని అందరికీ వర్తింపజేయాలని

### హైకోర్టునాశ్రయించిన ఎన్టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సంజయ్



కరీంనగర్, మార్చి 20 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా మండలి విద్యార్థులు, సిబ్బందికి బయోమెట్రిక్ విధానాన్ని అమలుపరచాలని కోరుతూ నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర సంజయ్ కుమార్ సోమవారం హైకోర్టునాశ్రయిం చారు. ఈ సందర్భంగా ఆయన కరీంనగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని కేవలం డిప్లొమా విద్యార్థులకు మాత్రమే బయోమెట్రిక్ విధానాన్ని వర్తింపజేస్తున్నారని, ఇదే పద్ధతిని ఎంబిఎ, ఎంసిఎ, ఇంజనీరింగ్, ఫార్మసితో పాటు మిగతా కోర్సుల విద్యార్థులకు అమలుచేయాలని కోరారు. గత ఏడాది నుంచే బయోమెట్రిక్ విధానాన్ని అమలుపరచాలని తెలంగాణ లో ప్రైవేట్, ప్రభుత్వ యూనివర్సిటీలు, కళాశాలలకు సాంకేతిక విద్యాశాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ ఆదేశాలు జారీ చేసినా అది అమలుకు నోచుకోవడం లేదన్నారు. కేవలం జే.ఎన్.టి.యు యూనివర్సిటీ లో డిప్లొమా విద్యార్థులతో పాటు సిబ్బందికి మాత్రమే గత మూడు నెలల నుండి ప్రారంభించారన్నారు. మిగతా విభాగాలకు బయోమెట్రిక్ అమలు చేయడం లేదన్నారు. ఇదే విషయమై కోర్టు ను ఆశ్రయించి వచ్చే సంవత్సరం నుండి బయోమెట్రిక్ విధానాన్ని నాన్ టీచింగ్, టీచింగ్, విద్యార్థులకు అమలు చేయాలని కోరారు. బయోమెట్రిక్ పెట్టక పోవడం వల్ల విద్యార్థులు చదువులో వెనక పడుతున్నారని కొన్ని కళాశాలలు కేవలం రీయింబర్స్ మెంట్ కోసం అక్రమాలకు పాల్పడుతున్నాయని, బయోమెట్రిక్ పెట్టడం వల్ల అక్రమాలకు అడ్డు కట్ట వేయవచ్చని తెలిపారు. కరీంనగర్ లో తిమ్మాపూర్‌లోని ఒక ఇంజనీరింగ్ కళాశాలలో 1100 మందికి గాను కేవలం 150 మంది మాత్రమే పాస్ అయ్యారని ఇలా బయోమెట్రిక్ విధానం అమలు చేయకపోవడం వలన విద్యార్థులు చాలా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి బయోమెట్రిక్ అమలు చేయాలని లేని యడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశం లో నాయకులు బద్దం ప్రవీణ్ రెడ్డి, రాకేష్ , ప్రశాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు రుణపత్రాల పంపిణీ



ఇల్లంతకుంట, మార్చి 20 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల ప్రొసీడింగ్స్‌ను సోమవారం స్థానిక సర్పంచ్ బిలవేణి పర్శరాములు, శ్రీనాథ్‌గౌడ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సంధ్య , సిఎ దొంతి పద్మ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తిని మల్లయ్య, ప్యాక్స్ డైరెక్టర్ కట్ట లచ్చయ్య , మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి, గ్రామ పారిశుధ్య ప్రణాళిక



తిమ్మాపూర్, మార్చి 20 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో సోమవారం పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామ పారిశుధ్య ప్రణాళిక తయారీపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల సౌకర్యం, ఇంకుడు గుంతల నిర్మాణం, తడి చెత్త పొడి చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, గ్రామంలోని వివిధ సంస్థల పారిశుధ్య వసతులపై సమగ్ర సర్వే నిర్వహించి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో చేర్చి గ్రామాన్ని సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని పలువురు టీం అధికారులు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిపి కేతిరెడ్డి వనితదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం పై సమగ్ర సర్వే నివేదిక తయారు చేసినట్లుగా అన్ని గ్రామా లు కూడా పారిశుధ్యం పై సమగ్ర నివేదిక తయారు చేసి ఇంకా మిగిలి పోయిన పనులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేసి, జిల్లా స్థాయిలో మండలాన్ని ముందు వరుసలో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీసాల అంజయ్య, ఉప-సర్పంచ్ ప్రణీత్ రెడ్డి, ఎంపీటీసీ కిన్నెర సుజాత సారయ్య, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీఓ కిరణ్ కుమార్, స్వచ్ఛభారత్ మిషన్ టీం సభ్యులు టి. రమేష్, కే. వేణుప్రసాద్, డీటీమ్ సురేందర్ శ్రీధర్, యూనిసెఫ్ క్లస్టర్ ఫెసిలిటేటర్ రవి , ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, ఫీల్ అసి స్టెంట్లు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన మండల వాసి



మల్లాపూర్, మార్చి 20 (మనం న్యూస్) : ఈనెల 18న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సెస్సీ సిజిఐ ఫలితాల్లో జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వివి.రావుపేట్ పెద్దమ్మ తండాకు చెందిన జరుపుల తిరుపతి, కాంత దంపతుల కుమారుడు శ్రీకాంత్ గణాంకాధికారిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. శ్రీకాంత్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల అతని నానమ్మ నాగమ్మ తోపాటు బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



జమ్మికుంట రూరల్, మార్చి 20 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లిలో గత మూడు రోజులుగా కురుస్తున్న వడగండ్ల వర్షం కారణంగాదెబ్బతిన్న పంటలను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరపల్లి, కాపులపల్లే గ్రామాల్లో వడగండ్ల వర్షం కారణంగా దాదాపు రెండు వందల ఎకరాల మొక్కజొన్న పంట నేలకొరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ప్రజలను, రైతులను మరిచిపోయినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రైతు పక్షపాతి ప్రభుత్వం అని చెప్పుకునే కేసీఆర్ ఇప్పటికైనా రైతుల పంట నష్టాన్నీ అధికారులతో అంచనా వేయించి ఎకరానికి నలభై వేయిల చొప్పున రైతులకు నష్టపరిహారం చెల్లించి చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, కసుబోజు ల వెంకన్న, పొల్సాని సంతోష్ రావు, కోరపెల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, ఎర్రబెల్లి తిరుపతి రావు, రైతులు కోమల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ రెడ్డి, నరోత్తంరెడ్డి, సమ్మయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు



ఇల్లందకుంట, మార్చి 20 (మనం న్యూస్): హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ఆవరణలో కేక్ కట్ చేసి అనాధ శ్రమం లో స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజల హృదయంలో నిలిచిన నాయకుడు ఈటెల రాజేందర్ అన్నారు. ఆయనకు సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బైరెడ్డి రమణారెడ్డి, ఆరెల్లి జ్యోష్న శ్రీనివాస్, ఉప్పుల రమేష్, రావుల విజయ్ బాబు, తిరుపతి రెడ్డి, భినవేని మహిపాల్ యాదవ్, కళ్ళెం సత్యనారాయణ రెడ్డి, కంకణాల సురేందర్ రెడ్డి,శ్రీ షఫీ, అంతం ఎల్లారెడ్డి, గురుకుంట్ల సాంబయ్య, మురహరి గోపాల్ ,కొత్త శ్రీనివాస్, రియాజ్, మట్ట పవన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్,జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి, చదువు సాయిరెడ్డి, సధాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, అబ్బిడి సురేందర్ రెడ్డి,నూనె శివ, రమణాచారి, దేవేందర్, చీపతి శ్రీకాంత్, సంజీవరెడ్డి, పమిండ్ల రాజు, జంగం సమ్మయ్య, రమేష్, స్వామిదాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జిపై విచారణ జరిపించాలని..

# బిజెపి శ్రేణుల నిరసన దీక్ష

కరీంనగర్, మార్చి 20 (మనం న్యూస్): పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ బిజెపి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు మాట్లాడుతూ టిఎస్పీఎస్సీ పేపర్ల సంఘటనతో ప్రమేయం ఉన్న దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులు గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల భవిష్యత్తును నిర్వీర్యం చేస్తూ వారి జీవితాలతో కెసిఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపడ్డారు. నిరుద్యోగులంతా సంఘటితశక్తిగా మారి కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి ఒక్క పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించిన దాఖలాలు లేవని, గతంలో నిర్వహించిన పరీక్షలపై కూడా అనేక అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. తొమ్మిదేళ్ల కాలంగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు చేసింది ఏమీ లేదని, నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటు, వారి నోట్లోమట్టికొడుతుందనిమండిపడ్డారు. కనీసం నిరుద్యోగులను ఆదుకోవడానికి గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన నిరుద్యోగ భృతి రూపాయలు 3016 లు అందించలేని దౌర్భాగ్య స్థితిలో కెసిఆర్ ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. మాయమాటలతో మోసపూ రిత వాగ్దానాలతో ఇన్నేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వంనిరుద్యోగులను మోసం చేస్తుందని విమర్శించారు.గతంలో నిర్వహించిన అనేక పరీక్షల్లో కూడా ఇలాంటి అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు రావడం కెసిఆర్ ప్రభు త్వ పాలనపనితీరుకు , వైఫల్యాలకునిదర్శనమన్నారు. గతంలో ఇంటర్ బోర్డు



పరీక్షల్లో జరిగిన తప్పుల వల్ల కూడా 30 మంది విద్యార్థులు ఆత్మహత్య

చేసుకున్నారు ఎంసెట్ పరీక్ష పేపర్ లీకు చేసిన దోషులను కూడా ఇప్పటివరకు శిక్షించలేదని, తెలంగాణ రాష్ట్రంలో అనేక మంది నిరుద్యోగ యువత ఆత్మహత్య చేసుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి పరీక్షల పేపర్ లీకు చేస్తూ నిరుద్యోగ యువతను కెసిఆర్ సర్కార్ మోసం చేస్తుందన్నారు. టిఎస్పిఎస్సి బోర్డు యాజమాన్యంపై , పేపర్ లీకులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, నిరుద్యోగులు అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఐటి మంత్రి కేటీఆర్ పేపర్ లీకేజీకి బాధ్యత వహించి రాజీనామా చేయాలని, లేకపోతే మంత్రివర్గం నుండి ఆయనను తప్పించా లని , పరీక్ష రాసిన అభ్యర్థులందరికీ లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కరీంనగర్ అసెంబ్లీనియోజకవర్గ బిజెపి పక్షాన ఈ సందర్భంగాడిమాండ్ చేస్తున్నామన్నారు.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, కొరటాల శివరామయ్య,కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ , జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, పుప్పాల రఘు, కార్పొరేటర్ రాపర్తి విజయ, నాగసముద్రం ప్రవీణ్, బండ రమణారెడ్డి, జాడి బాల్ రెడ్డి, మునిగంటి కుమార్ , ఉప్పరపల్లి శ్రీనివాస్ ,పాదం శివరాజ్, కడార్ల రతన్ కుమార్, దాసరి రమణారెడ్డి కొత్త ప్రభాకర్ రెడ్డి, మామిడి చైతన్య, మామిడి రమేష్, రాగి సత్యనారాయణ ,లాల మురళి, కైలాస నవీన్, దేవి శెట్టి నవీన్ కుమార్, కూర మైపాల్ రెడ్డి, ధీరజ్, ప్రశాంత్, శ్రీనివాస్ , అనిల్, నాంపల్లి శ్రీనివాస్, వరల జ్యోతి, బైరి చంద్రకళ, గుండఅరుణ, సోనీ, రాజు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్పీఎస్సీ బోర్డు కమిటీని రద్దు చేయాలని

### బిఎస్పీ ధర్నా



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 20 (మనం న్యూస్): టిఎస్పీఎస్సి బోర్డు కమిటీ రద్దు చేయడంతో పాటు బోర్డు చైర్మన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ, బిఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్ర మాట్లాడుతూ పేపర్ లీకేజీ కేసును సిబిఐకి అప్పగించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య,రాష్ట్ర నార్త్ మహిళ కన్వీనర్ అక్కినపల్లి శిరీష,జోనల్ మహిళ కన్వీనర్ జన్ను స్వరూప, జిల్లా ఇంచర్జ్ మంద బాలయ్య ,జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్ కార్యదర్శిలు కొంకటీ శేఖర్,బడుగు నరేష్,కుమ్మరి సంపత్,మరేపల్లి మోగిలయ్య,జిల్లా కోశాధికారి కంపెల్లి రాజు,అసెంబ్లీ అధ్యక్షులు గాలి అనిల్ కుమార్,బోనగిరి ప్రభాకర్, నల్లాల రాజేందర్,మహిళ కన్వీనర్ అల్లూరి అనురాధ, కంపెల్లి విజయ,టౌన్ అధ్యక్షులు అస్తపురం మధు, పాల్గొన్నారు.

## ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు



వీణవంక- మార్చి20(మనం న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఈటల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల బిజేపిపార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నియోజక వర్గ ఇంచార్జి మాడగౌతమ్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లుపంపిణి చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అలాగే ఎలుబాక గ్రామ ముదిరాజ్ సంఘం నాయ కులు పోలు రాజుతో పాటు పలువురు ఈటల అభిమానులు చరవా ణి ద్వారా ఈటల రాజేందర్‌కు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు రామిడిఆదిరెడ్డి, నాయకులు పెద్ది మల్లారెడ్డి, అల్లపురెడ్డి దేవేందర్‌రెడ్డి, బుర్ర కుమార్, అబ్దుల్ అఖిల్,మారం తిరుపతిరెడ్డి, సంధి సురేందర్‌రెడ్డి, కొమురయ్య తో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక ముగింపు శిబిరం



పెద్దపల్లి, మార్చి 20 (మనం ప్రతినిధి): గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులు గల ఏడు రోజులుగా మండలంలోని రాఘువాపూర్ గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారం ముగించారు. ఈకార్యక్రమానికి కానపర్తి శ్రీనివాసరావు బిఈ (మైనింగ్/ఓయూ) మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా, వాటన్నింటిని ఒక ప్లాస్టిక్ డబ్బాలో వేసి చెత్తకుండిలో వేయాలని సూచించారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటరీలకు రాఘువాపూర్ గ్రామ కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ఏవిధంగా ఎదుర్కోవాలనే పలు సూచనలు చేశారు. అనంతరం గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో చదువుతో పాటు సామాజిక సేవ అలవస్తుందని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. అనంతరం రాఘువాపూర్ గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈకార్యక్రమంలో గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారి ఎం ఏ సమద్, అధ్యాపకులు రాజు, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం



జమ్మికుంట రూరల్, మార్చి20(మనం న్యూస్): జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి నిర్మాణానికి ఇనుగాల క్రాంతి సోమవారం 10వేల116/-రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బొజ్జం తిరుపతి రెడ్డి, ఇటీకాల రవీందర్ పోతరాజు కుమారస్వామి మరియు మాచనపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవతకు ఎంపి సతీమణి ప్రత్యేక పూజలు



కరీంనగర్, మార్చి 20 (మనం న్యూస్): స్థానిక కోతి రాంపూర్ లోని పోచమ్మ దేవాలయంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ సతీమణి బండి అన్నపూర్ణ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నేతలు మాసం గణేష్, పసుపులేటి శివానందం, కలి కోట మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల రైతులు ఆందోళన

## రెండు గంటల పాటు రాస్తారోకో

## ఇబ్బంది పడ్డ ప్రయాణికులు,వాహనదారులు

మంథని,మార్చి 20 మనం న్యూస్ ః మంథని మండలంలోని ఆరింత, వెంటాపూర్,రామయ్యపల్లి గ్రామాలకు చెందిన రైతులు సోమవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఈ మూడు గ్రామాల్లోని సుమారు 450 ఎకరాల వ్యవసాయ భూములు ముంపుకు గురవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు రెండు గంటల పాటు నిర్వహించిన ఈ ధర్నా వల్ల వాహనాలు అన్ని చౌరస్తా ప్రాంతంలో నిలిచిపోవడంతో ప్రయాణికులు,వాహనదారులు,ప్రజలు ఇబ్బంది పడ్డారు. ముంపు వల్ల నష్టపోతున్న తనకు వెంటనే నష్టపరిహారం అందజేయాలని రైతులు ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఆర్డీవో తమకు హామీ ఇస్తే కానీ ఇక్కడి నుండి విశ్రమించేది లేదని రైతులు భీష్మించుకొని కూర్చున్నారు. ఈ సందర్భంగా రైతులకు అఖిలపక్ష నాయకులు మద్దతు ప్రకటించారు. మంథని ఎమ్మార్వో బండి ప్రకాష్,రైతుల వద్దకు వచ్చి మీ డిమాండ్స్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా మంథని ఎస్ఐ వెంకటేశ్వర్లు,రైతులను సమన్వయపరిచి ఎలాంటి ఆందోళనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం

### జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



కరీంనగర్ బ్యూరో, మార్చి20( మనంన్యూస్): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల వచ్చిన ప్రజల నుండి 171 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమ స్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అక్కడికక్కడే సంబంధిత శాఖలు పరిష్కారించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ తహసీల్దార్ 14, అర్బన్ తహసీల్దార్ కార్యాలయానికి 14 , మున్సిపల్ కమీషనర్ కరీంనగర్ కార్యాలయానికి 10, తహసీల్దార్ చిగురుమామిడి కార్యాలయానికి 10, దరఖాస్తులు మిగిలిన శాఖలన్నిటింకి కలిపి 123 ధరఖాస్తులు, మొత్తం 171 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ట్రైని కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, జడ్పి సిఈఓ ప్రియాంక, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలను

## పరిశీలించిన వ్యవసాయ అధికారి శ్రీకాంత్



ముత్తారం, మార్చి 20 మనం న్యూస్ ః ముత్తారం మండలంలోని ఓడేడు, అడవిశ్రీరాంపూర్,పోతారం గ్రామాల్లో వ్యవసాయ అధికారులు గ్రామాల్లో సోమవారం పంటల పరిశీలన చేయడం జరిగింది. నిన్న రాత్రి కురిసిన వడగండ్ల వానకు కోత దశలో ఉన్న వరి సుమారు ఓడుడు లో 130 ఎకరాలు,అడవిశ్రీరాంపూర్‌లో 50 ఎకరాలు,పోతరంలో 22 ఎకరాలు ప్రాథమికంగా నష్టం జరిగినట్లు గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రాథమిక నివేదికను ఉన్నత అధికారులకు పంపుతామని తెలిపారు. అలాగే ప్రస్తుతం మబ్బు వాతావరణం ఉన్నందున వరిలో మానిపందు తెగులు సోకే అవకాశం ఉందన్నారు. ముందు జాగ్రత్త చర్యగా ప్రోపికనజోలే 2 ఎంఎల్/లీటర్ నీటి రి కలిపి పిచకారి చేయాలన్నారు. సందర్శనలో సర్పంచులు తుంగని సమ్మయ్య, నేతెట్ల మహేందర్,ఎంపిటిసి దొడ్డ గీత రాణి - బాలాజీ,సింగిల్ విండో వైస్ చైర్మన్ రమణారెడ్డి,అడవిశ్రీరాంపూర్ ఉపసర్పంచ్ మద్దెల దివాకర్,ఎఈఓ లు మౌనిక,హారిక,శ్రీలేఖ,రైతులు పాల్గొన్నారు.

## సిట్టింగ్ జార్జితో విచారణ జరిపించాలి

### దోషులను కఠినంగా శిక్షించాలి - బిజెపి మండల నాయకులు




మంథని,మార్చి 20 మనం న్యూస్ ః మంథని పట్టణంలో బిజేపి పార్టీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి ఆదేశాల మేరకు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జర్జితో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని మంథని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి పార్టీ నాయకులు సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు ఎడ్ల సదాశివ,ప్రధాన కార్యదర్శి సభను సంతోష్ మాట్లాడుతూ బాధ్యులైన కేటిఆర్,విద్యాశాఖ మంత్రి ని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.నైతిక బాధ్యత వహించి సీఎం కేసీఆర్ రాజీనామా చే య్యాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 11 ఏళ్ళు నిరుద్యోగుల కళను నిరుగార్చి కేసీఆర్ విద్యార్థుల కళ్ళలో మట్టి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో విద్యార్థి కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయల ఖర్చు పెట్టారని అభ్యర్థులు ఎలాంటి ఆత్మహత్యలు చేసుకోవద్దని తెలంగాణ యువత బరిగీసి కొట్లాడాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను

## ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ



ముత్తారం,మార్చి 20 మనం న్యూస్ ః మాజీ మంత్రి మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశానుసారం నిన్న కురిసిర అకాల వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను కాంగ్రెస్ పార్టీ తరపున ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అడవిశ్రీరాంపూర్ గ్రామంలో రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. కొన్ని రోజుల్లో పంట చేతికి వచ్చే సమయానికి వడగళ్ల వాన పడి రైతులు రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరాకి 2000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు వారి వెంట కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు ఆకోజ్ అశోక్,నాయకులు తోడేటి శశికుమార్,దామ శ్రావణ్,రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్




రామగిరి,మార్చి 20 మనం న్యూస్ ః రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధి 7 వ వార్డు (బేగంపేట్ ఎక్స్ రోడ్డు) లో ఉపాధిహామీ పథకంలో సీసీ రోడ్డు పనులను సోమవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ప్రారంభించారు. రూ.3 లక్షల ఉపాధి నిధులు ఈ రోడ్ నిర్మాణానికి కేటాయించినట్లు ఆమె తెలిపారు. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సహకారంతో ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుబ్బాక సత్యారెడ్డి,వార్డు సభ్యులు బొంగురాల రవి,కొవ్వూరి సురేష్,కో ఆప్షన్ సభ్యులు వేగోళపు మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి పెండ్లి రమ్య,బా(తె)రాస అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్‌రావు,సందవేన కుమార్,గాజుల మల్లేష్,బూర్గు రాజు,బుద్దే శ్రీకాంత్,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో

## మిషన్ అంత్యోదయ గ్రామసభ




రామగిరి,మార్చి 20 మనం న్యూస్ ః రామగిరి మండలం, కల్వచర్ల గ్రామంలో మిషన్ అంత్యోదయ గ్రామసభ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేము కనకయ్య, వార్డు సభ్యులు బిరుదు భాగ్యలక్ష్మి,బొల్లవరం భాస్కర్ రావు,పంచాయితీ కార్యదర్శి సతా శ్రీనివాస్,కరోబార్ కనకయ్య, శ్రావణ్,అంగన్వాడీ టీచర్స్,ఆశా వర్కర్స్,గ్రామపంచాయతీ సభ్యులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్



రామగిరి,మార్చి 20 మనం న్యూస్ ః రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధి 7వ వార్డు (బేగంపేట్ ఎక్స్ రోడ్డు) లో ఉపాధిహామీ పథకంలో సీసీ రోడ్డు పనులను సోమవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ప్రారంభించారు. రూ.3 లక్ష ఉపాధి నిధులు ఈ రోడ్ నిర్మాణానికి కేటాయించినట్లు ఆమె తెలిపారు. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సహకారంతో ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుబ్బాక సత్యారెడ్డి,వార్డు సభ్యులు బొంగురాల రవి,కొవ్వూరి సురేష్,కో ఆప్షన్ సభ్యులు వేగోళపు మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి పెండ్లి రమ్య,బా(తె)రాస అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్‌రావు,సందవేన కుమార్,గాజుల మల్లేష్,బూర్గా రాజు, బుద్దేశ్రీకాంత్;కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సమాజసేవకుడు ఉదయనందన్‌రెడ్డికి ఘన స్వాగతం



వీణవంక-మార్చి20(మనం న్యూస్): మండలంలోని శ్రీరాములపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ దర్శనానికి సమాజ సేవకుడు, యూప్‌టీవీఅధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి విచ్చేయగా గ్రా మం లోని మహిళలు మంగళహారతులతో ,డప్పుచప్పుల్లతో ఆయనకు ఘనస్వాగ తం పలికారు. ప్రతీ సంవత్సరము లక్షలాది రూపాయలు వెచ్చించిపేదలకు ,విద్యార్థులకు ,రోగులకు కష్టాలలో ఉన్నమండల ప్రజలకు సమాజసేవ చేస్తున్నందుకుగాను గ్రామ సర్పంచ్ కొల్లూరి సంధ్యబాపురావు ఉదయ్‌నం దన్‌రెడ్డికి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ములో నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి తనవంతు తోడ్పాటు అంది స్తానని గ్రామస్తులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొబ్బల దామోదర్‌రెడ్డి,ఆలయకమిటీ చైర్మన్ సమ్మిరెడ్డి,మాజీ జడ్పిటిసి ప్రభాకర్, మ్యాడగోని తిరుపతిగౌడ్, బొబ్బలశ్రీనివాస్‌రెడ్డి, కొండాల్ రెడ్డి, దేవుని శ్రీనివాస్, రాజయ్య, తిరుపతయ్య, ప్రసాద్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



వీణవంక-మార్చి20(మనంన్యూస్): మండలంలోని బిజేపి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి,కొల్లూరి సంధ్యబాపురావు, విజయ్‌రెడ్డి, విజయ్ శ్రీనివాస్ లు సోమవారం ఈటల రాజేందర్ జన్మది నాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని తన నివాసంలో ఈటలను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో ఈటలరా జేందర్ నాయకత్వంలో రాష్ట్రంలో బిజేపి పార్టీ అధికారంలోకి వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## లక్ష్మక్కపల్లిలో ఈటల జన్మదిన వేడుకలు



వీణవంక- మార్చి20(మనం న్యూస్): మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో మద్దుల ప్రశాంత్‌పటేల్ ఆధ్వర్యంలో సోమవారం హుజురా బాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈటల రాజేందర్ ఎల్లప్పుడు ఆయురా రోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాల ని ప్రజలకు సేవలందించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొంకూరి సమ్మయ్య, గెల్లు శీను, మేకల రాజిరెడ్డి, నందికొండ కొండారెడ్డి, గోపి పరశురాంరెడ్డి, రాజు, స్వామి, తిరుపతిరెడ్డి, ఇంద్రారెడ్డి, సమ్మయ్య, మర్రి పర్వతాలు, శెట్టి ప్రదీప్, గెల్లు ఓంప్రకాష్ ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను స్వతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలి

### ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

పెద్దపల్లి, మార్చి 20 (మనం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమకారులను స్వతం త్ర్య సమరయోధులుగా గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చే యాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ జిల్లా కలెక్టర్ సంగీత సత్యానారా యణకు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఉద్యమకారులు మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాత్రినక పగలనకా ఎన్నో ఉద్య మాలు చేశామని రానున్న జూన్-2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి ఉద్యమకారుని గౌరవించి సన్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వినతిలో కోరారు. సీఎం కేసీఆర్ ఉద్యమకారులను ఆదుకోవాలని, తాము తెలంగాణ ఉద్యమం కోసం తమ జీవితాలను పనంగా పెట్టామని, ఆర్థికంగా చాలా నష్టపోయామని, తమకు సంక్షేమ పథకాలలో 20శాతం వాటా






మరియు ప్రతినెల పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. తాము 2001నుండి 2014వరకు తెలంగాణ కోసం ఉద్యమాలు చేపట్టి జైలు జీవితం గడిపామని ఆవినతిలో కోరారు. ఈకార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు చంద్రకళ, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, జిల్లా ఉపాధ్యక్షులు జానుగారి సుధాకర్,గోగుల రాజిరెడ్డి, రాజా వీర్‌గౌడ్, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, పెద్దిరెడ్డి భగవాన్‌రెడ్డి ,పింగిరాజు, దుబాసి శ్రీనివాస్, ఇట్టాం గట్టయ్య, పెంచాల మల్లన్న, రవ్వల తిరుపతి, బుర్రతిరుపతిగౌడ్, వేల్పుల సదాశివ్, గట్టు సమ్మయ్య, బండ నిఖిల్, ఆలేటి ఎల్లమ్మ, మిట్టపల్లి దుర్గమ్మ, కోపెల్లి శాంతమ్మ, బోయినపల్లి నర్సమ్మ, ఎండి ఖతిజా, పానగంటి గట్టయ్య, దువ్వాసి పార్వతి, గన్నమేమి రాజేశ్వరి, పంక రవీందర్, కోట కనుకయ్య, దుర్గం రవీందర్, చిట్టిమల్ల హనుమల్లు, చింతాల తిరుపతి, సొల్లు ఓదెలు, మూల మల్లేశం, కారుకూరి పోశం, ఒడ్నాల బసవయ్య, మంథని విజయ్‌కుమార్, జాడి సంపన్న, జిమిడి కొండయ్య, ఆరెల్లి పోషం, కారుకూరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## ఊర చెరువుకు గండి

### వృధాగా పోతున్న నీరు

శంకరపట్నం, మార్చి 20 (మనం న్యూస్ ): శంకరపట్నం మండల పరిధిలోని అంబాల్ పూర్ ఊర చెరువుకు గండి పడి నీరు వృధాగా పోతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలతో ఊర చెరువుకు గండి పడగా దాన్ని పూడ్చే కార్యక్రమాలను చేపట్ట డంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నార న్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గండి కారణంగా చెరువులోని నీరు రోజురోజుకు తగ్గుతుండడంతో గ్రామంలోని రైతులు, మత్స్యకారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే చెరువు రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



రాజన్న సిరిసిల్ల, మార్చి 20 (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని 22వ వార్డులోప్రభుత్వం నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం వార్డు కౌన్సిలర్ కల్లూరి లత మధు లబ్దిదారులకి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లత మాట్లాడుతూ ఉల్లెందుల రాములు 25వేలు, ఇప్పకాయల బాలలక్ష్మి 24వేలు, బివనపల్లి వర్షిత 19వేల రూపాయల విలువ చేసే చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పంగ రవి, అన్నారపు రాజలింగం, చేరాల పోశెట్టి, గుడ్ల నరేష్, గాజుల బాలకృష్ణ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు



జమ్మికుంట, మార్చి 20 (మనం న్యూస్): హుజూరాబాద్ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ 59వ జన్మదిన వేడుకలను బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో ఈటల రాజేందర్ ఉన్నత పదవులు పొందాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల రాజేందర్, పల్లపు రవి, మోతే స్వామి, ఇటికల సరూప, అప్పం మధు యాదవ్, ఠాగూర్ రాజేష్, కైలాస కోటి గణేష్, రావుల శ్రీనివాస్, మోడం రాజు, కొండ్ల నాగేష్, బూరుగుపల్లి రామ్, రాచపల్లి ప్రశాంత్, శనిగరపు రవి, ఇల్లందుల శ్రీనివాస్, ఎండి.రజియా, రేవెల్లి వెంకటస్వామి, రామస్వామి, నాగపురి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్



రాజన్న సిరిసిల్ల, మార్చి 20 (మనం న్యూస్): ప్రజావాణి సందర్భంగా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన ఐడిఓసిలోని ఆడిటోరి యంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓటి శ్రీనివాస్, వేములవాడ ఆర్డివో పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడి చేయడం హేయమైన చర్య

### జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి

జగిత్యాల ప్రతినిధి, మార్చి 20 (మనం న్యూస్): ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కారానికి కృషి చేస్తున్న 'క్యూ న్యూస్' కార్యాలయంపై దాడిచేయడం హేయమైన చర్య అని, ఇలాంటి దాడులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరునగరి శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తోన్న వార్త ప్రసారసాధనాల కార్యాలయాలపై దుండగులు దాడి చేయడం సరైంది కాదని తెలిపారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు క్యూ న్యూస్ ఛానెల్ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్న తీన్మార్ మల్లన్న ప్రజాధరణ పొందుతున్నాడని అక్కసు పెంచుకున్న కొందరు వ్యక్తులు కార్యాలయంపై దాడి చేసి కంప్యూటర్లు, ఇతర సామాగ్రిని ధ్వంసం చేయడం పత్రిక స్వేచ్ఛను కాలరాయాడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో వార్త ప్రసారసాధనాలకు గౌరవం ఉందని ఫోర్త్ ఎస్టేట్ గా భావించే వార్త ప్రసారసాధనలను ఆగౌరవపరిచేవిధంగా దాడులకు పాల్పడడం క్షమించరానిదన్నారు. క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి చేసిన వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కిషన్ రెడ్డి, శ్రీనివాస్‌లు పేర్కొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల ప్రతినిధి, మార్చి 20 (మనం న్యూస్): ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న జగిత్యాల రూరల్ మండలం మోతే, చల్ గల్, సారంగాపూర్ పెంబట్ల గ్రామాల్లో పంటలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మోతే గ్రామానికి చెందిన కౌలు రైతు సంగెం భూమయ్య పంటను పరిశీలించారు. తాను ఎకరానికి 15 వేల చొప్పున 4 ఎకరాలు కౌలుకు తీసుకొని మొక్కజొన్న, టమాటా సాగు వేశానని, అకాల వర్షానికి మొక్క జొన్న నేలవాలిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎదుట సదరు రైతు గోడు వెళ్లబోసుకున్నారు. చల్గల్ లో చందా భూమయ్య, చినకొల భూమయ్య, బద్దం శ్రీనివాస్ పంటలను జీవన్ రెడ్డి పరిశీలించారు.వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షానికి పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట చేతికందే సమయానికి అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోయారని, అకాల వర్షాలతో నష్ట పోయిన పంటలను అంచనా వేసేందుకు అధికారులు సర్వే చేయాలన్నారు. పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జున్ను రాజేందర్ ,సురేష్, వేణు, సతీష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : కరీంనగర్ క్రైమ్, గంగాధర, గన్నేరువరం, మానకొండూర్ రూరల్.
జగిత్యాల జిల్లా : జగిత్యాల టౌన్, జగిత్యాల రూరల్, ఎడ్యూకేషన్, దరూర్ క్యాంపు, మేడిపల్లి, ఇబ్రహీంపట్నం, కథలాపూర్, సారంగాపూర్, గొల్లపల్లి, మల్యాల, ఎండపల్లి,
రాజన్న సిరిసిల్ల జిల్లా : సిరిసిల్ల క్రైమ్, సిరిసిల్ల ఆర్.సి., రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, వేములవాడ ఆర్.సి., ముస్తాబాద్.
పెద్దపల్లి జిల్లా : పెద్దపల్లి / ఆర్.సి., టౌన్, రూరల్, రామగుండం, కోల్‌సిటీ, జూలపల్లి, ఓదెల, పాలకుర్తి, అంతర్గాం, 8ఇన్ క్లైయిన్ కాలని, బసంత్‌నగర్.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
ఇ.నెం. 1-6-169, మమత థియేటర్ ప్రక్కన,
కలెక్టరేట్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.

కె. తిరుపతి రెడ్డి
బ్యూరో ఇంచార్జ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా
సెల్ : 83339 98076